# కలసపాడు మండలంలో ముగిసిన బీసీ లోన్ల ప్రక్రియ.



**కలసపాడు ఫిబ్రవరి 19 పెన్ పవర్.** కలసపాడు మండలంలో బీసీ, లోన్లకు సంబంధించిన ప్రక్రియ సజావుగా ముగిసిందని, ఎంపీడీవో మహబూబ్ బి తెలిపారు. బుధవారం మండలంలో బీసీ లోన్లకు 331 మంది దరఖాస్తు చేసుకున్నారు. మధ్యాహ్న సమయానికి 166 మంది నీ ఇంటర్వ్యూ చేసినట్లు తెలిపారు. మండలంలో మండలానికి 20 బీసీ 18 ఓబిసి ఒకటి జనరిక్ యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలను పోరుమామిళ్ల ,కలసపాడు, కాశి నాయన, ఏపీజీబీ, మరి ఎస్బిఐ అధికారులు కలసి దరఖాస్తుదారుల పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటో ఐటమ్.. ఇంటర్వ్యూ చేస్తున్న ఎంపీడీవో మహబూబ్ బి.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప

## అన్నమయ్య జిల్లా

# గూడూరులో గ్రావెల్ అక్రమ రవాణా

## - రెవెన్యూ అధికారుల అడ్డుకట్ట







**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19:**గూడూరులో ఇష్టా రాజ్యంగా పగలు, రాత్రి తేడా లేకుండా రెచ్చిపోతున్న గ్రావెల్ దందా దారులపై రెవెన్యూ అధికారులు అడ్డుకట్ట వేసి కళ్లెం వేశారు. బుధవారం గూడూరు పట్టణ శివారులోని జగనన్న లేఔట్ లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్, మట్టిని జెసిబి తో తవ్వి తరలిస్తున్న వాహనాలను గూడూరు మండల తహసిల్దార్ ఆదేశాలతో విఆర్ఓ, సిబ్బంది గుర్తించి రెండు ట్రాక్టర్లను, జెసిబి ని స్వాధీనం చేసుకొని గూడూరు రూరల్ పోలీసులకు అప్పగించారు. గత ఆరు నెలల నుండి గూడూరు పట్టణం, పరిసర ప్రాంతాలకు పట్టణం శివారులోని టిడ్కో గృహాల వెనుక భాగాన గత ప్రభుత్వం లో అనుమతులు లేకుండా తీసిన ప్రాంతంలో పెద్ద పెద్ద జెసిబి,హిటాచీలతో మట్టిని గ్రావెల్ ను తీసి టిప్పర్లతో, ట్రాక్టర్లతో పగలు, రాత్రి తరలించినా అధికారుల్లో స్పందన లేకపోయింది. బుధవారం ఒక్కసారిగా అక్రమంగా తరలిస్తున్న వాహనాలపై రెవెన్యూ సిబ్బంది దాడులు చేసి స్వాధీనం చేసుకోవడం అందరిని ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. ఇదేవిధంగా రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు స్పందించి అక్రమ తరలింపుల అడ్డుకొని చర్యలు తీసుకునేలా కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. పవర్ పాలిటిక్స్ కు అధికారులు లొంగుతారో.. అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు, జెసిబి యజమానులపై చర్యలు తీసుకుంటారో వెయిట్ అండ్ సీ.

# మార్చి 8న జాతీయ లోక్ అదాలత్ - ఏడవ అదనపు

## జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం వెల్లడి




**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ 19**

మార్చి 8వ తేదీ జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, కక్షిదారులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని తమ కేసులను రాజీ చేసుకోవాలని గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించాలని, ఇందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం తెలిపారు. మంగళవారం గూడూరు రెండవ పట్టణంలోని కోర్టులో వారు పోలీసు అధికారులు, న్యాయశాఖ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.వి.సులోచన రాణి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శంకరయ్య, డి.ఎస్.పి గీతా కుమారి, సీనియర్ ఏపీపీ లక్ష్మీనారాయణ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కరరావు, న్యాయవాదులు కోటేశ్వరరావు, షేక్ మహబూబ్ బాషా, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు





**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి క్షేత్ర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**పెన్ పవర్ కడప వైయస్సార్ జిల్లా, ఫిబ్రవరి 19:**మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం పెండ్లిమర్రి మండలం పొలతల గ్రామంలో అన్నదానదేవస్థాన పరిపాలన భవనంలో శ్రీ మల్లేశ్వర స్వామి క్షేత్ర శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఈనెల 25, 26, 27 తేదీలలో మూడు రోజులు పాటు పొలతల మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మూడు రోజులు తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా



చేయాలన్నారు.జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నిరంతరం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, 108 104 వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని మెరుగైన పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని పంచాయితీ అధికారులకు చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. భక్తులకు రవాణా ఇబ్బందులు లేకుండా బస్సులు నడపాలన్నారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు

పొలతల వెళ్లే మార్గంలో రోడ్ల మరమ్మత్తులు త్వరితన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. వన సంరక్షణ పై బ్యానర్స్, శానిటైజేషన్ పై స్లోగన్ లను దేవాలయ ఆవరణ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. భక్తుల రద్దీనీ దృష్టిలో ఉంచుకొని దేవస్థాన పరిసర ప్రాంతాలలో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రెండు ఫైరింజర్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. క్యూ లైన్లు, ఉచిత ప్రసాదాల వద్ద ఎన్సీసీ,సేవకులు ఏర్పాటుచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. శ్రీ బండన్న స్వామి వద్ద రథోత్సవం సమయంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే దేవస్థాన పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.

ముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు కలిసి శ్రీ మల్లేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణాలను పరిశీలించారు.కళ్యాణ ఏర్పాట్లు,భక్తులు ఆలయంలోకి ప్రవేశించే మార్గాలను వారు పరిశీలించి పటిష్టంగా బ్యారికెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టు వీలర్ ఫోర్ వీలర్ పార్కింగ్ లను ఆయన పరిశీలించారు దముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు శ్రీ మల్లేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం వారు అక్కదేవతల,బండెన్న ఆలయాలను దర్శించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఈఓ కృష్ణా నాయక్, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి రాజ్యలక్ష్మి, డిఎం %డ% హెచ్ ఓ నాగరాజు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, పోలీసు అధికారులు, వైశాఖ అధికారులు, ట్రాన్స్ పోర్ట్ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆలయ పెద్దలు,సిరిగి రెడ్డి రాజా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ముక్కంటి సేవలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ

# మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్.





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 19.** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానానికి కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, కార్యనిర్వణాధికారి టి. బాపిరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు దేవస్థానం వేద పండితులు పౌరోహితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, తెదేపా నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు పాల్గొన్నారు.





## కేంద్ర గ్రామణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కు ఘనంగా స్వాగతం పలికిన బొజ్జల సుధీర్ రెడ్డి, కోలా ఆనంద్.





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 19.**కేంద్ర గ్రామణాభివృద్ధి, కమ్యూనికేషన్ మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వారికి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కలసి ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న మంత్రిని స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే స్వగృహానికి విచ్చేసి అల్పాహారం స్వీకరించారు. అనంతరం శ్రీ కాళహస్తీశ్వర స్వామిఅమ్మ వార్ల దర్శనానికి విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు రంగినేని చెంచయ్య నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, తిరుమల శెట్టి నరేష్, బగీర్తి వెంకటేష్, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ కుమార్, కఠికం చంద్రా శేఖర్ రాయల్, కనపర్తి రవి తేజ రాయల్, కునాటి నాగరాజు, రాజనాల, సజ్జలు హరీష్ రాయల్, సూర బిందు కుమార్, భరత్ నాయుడు, యతీష్, శ్రీపురం సుధాకర్, గిరిధర్ సాయి, నానీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఆరే మరాఠా అసోసియేషన్ చే...

-ఘనంగా శివాజీ జయంతి వేడుకలు




**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 19:**ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని శ్రీకాళహస్తి ఆరే మరాఠా అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వంచారు. ది స్కూల్ ప్రాంగణంలో ఉన్న స్వర్గీయ శాంతారామ్ రావు జె. పవార్ విగ్రహం వద్ద శివాజీ చిత్ర పటానికి పూజలు, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పి.వి.ఆర్ గ్రూప్ డైరెక్టర్ జనార్దన్ రావు జె పవార్ మాట్లాడుతూ ఛత్రపతీ శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం, ధర్మస్థాపన కోసం తన ఎంతో పోరాటం చేసారన్నారు. ఆయన తెలివితేటలు, యుద్ధతంత్రాలు, శత్రువులపై వ్యూహాత్మక దాడులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని పదోల్కర్ సత్యనారాయణ అన్నారు. శివాజీ రాజ్యపాలనలో ధర్మబద్ధమైన, సమానత్వపూరిత పాలన ఉండేదని మోరే ఉమేష్ రావు తెలిపారు. అలాగే ఆయన తెలివితేటలు, యుద్ధతంత్రాలు, శత్రువులపై వ్యూహాత్మక దాడులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో పడ్లోకర్ మహేశ్వర్ రావు, ఎన్.భాస్కర్ రావు, దయానంద రావు, సదారాం, హరి రావు, ప్రసన్నకుమార్, గోవర్ధన్ రావు, రాజశేఖర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించిన రాటకొండ ప్రసాద్.





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 19.**దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఈనెల 21వ తేదీ నుంచి జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మదనపల్లి వాస్తవ్యులు శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కాలేజ్ అధినేత రాటకొండ గురు ప్రసాద్ దంపతులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డికి అందజేశారు.

# న్యాయ విభాగము:

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప ఫిబ్రవరి 18.**"18-02-2025 వ తేదీన జరిగిన ఇంటింట న్యాయ ప్రచారంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 7654 గృహాలను విజిట్ మరియు 99 మంది ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లలను గుర్తింపు మరియు దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456"గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ శ్రీమతి జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇంటింటా న్యాయ ప్రచారం నిర్వహిస్తున్నాము. పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల లోపు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలకు సంబంధించిన సమస్యల గుర్తింపు మరియు నివారణ కొరకు ఇంటింటి న్యాయ ప్రచారము నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 46 టీమ్లను ఏర్పాటు చేయడం జరిగినది. ఒక్కొక్క టీం లో ఒక ప్యానల్ న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటరీ, ఒక ఏఎన్ఎం, ఒక ఆశా వర్కర్, ఒక అంగన్వాడి వర్కర్, ఒక వైద్యాధికారి, భవితా సెంటర్ నిర్వాహకులు మొదలైన వారు పాల్గొంటారు. ఈ టీం ఇంటింటా న్యాయాన్ని ప్రచారం నిర్వహించి అర్హులను గుర్తించడం జరుగుతుంది. వారికి తగు సహాయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించబడుతుంది. ఈ సదవకశాన్ని ప్రత్యేక పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి,



వీరి కోసం గౌరవ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 పథకములను ప్రవేశపెట్టినది, సద్వినియోగం చేసుకోవాలి, వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, బాల్య వివాహాలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు.

ఈ ఇంటింటా న్యాయ ప్రచారంలో జిల్లా వ్యాప్తంగా 7654 గృహాలను విజిట్ చేయడం జరిగినది అందులో 99 మంది ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లలను గుర్తించడం జరిగినది. వారికి కడప మరియు ప్రొద్దుటూరులో గల జిల్లా సత్వర చికిత్స కేంద్రము / జిల్లా బాల భవిత కేంద్రమును సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది. జిల్లా సత్వర చికిత్స కేంద్రాలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ కడప మరియు ప్రొద్దుటూరు సెల్ నెంబర్ 9014265600 మరియు డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ సెల్ నెంబర్ 8121952684. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకుని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, వైద్యాధికారులు, భవితా సెంటర్ నిర్వాహకులు మొదలైన వారు పాల్గొన్నారు.



## పోలీసులపై జగన్ వ్యాఖ్యలు అభ్యంతరకరం,ఆక్షేపనీయం.

**జగన్ పులివెందులలో గెలవడమే కష్టం.**

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**

**రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి.**



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ ఫిబ్రవరి 19.**మంగళ వారం నాడు జగన్ మోహన్ రెడ్డి పోలీసుల పైనా,అధికారులపైనా చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం,అక్షేపనీయమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు.బుధవారం నాడు వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షునిగా తమ పార్టీకి చెందిన మాజీ శాసన సభ్యులు వల్లభనేని వంశీ ని జైలు వద్దకు పోయి పరామర్శించడం తప్పు కాదు.తమ పార్టీకి చెందిన వాడు ఎలాంటివాడయినా కష్టాలలో వున్నప్పుడు పోయి పరామర్శించి భరోసా ఇవ్వడం నాయకుని లక్షణం,బాధ్యత.కానీ ఇది అక్రమ కేసని ,వంశీ సచ్చీలుడని వెనకేసుకు రావడం సమంజసం కాదు.కేసు అక్రమమా, సక్రమమా అన్నది కోర్టులో తేలుతుంది.వంశీ మీద అనేక కేసులున్నాయి.గతం లో అతడు టిడిపి నాయకుల మీద నోరు పారేసుకున్న విషయం అందరికీ తెలిసిందే.జగన్ పోలీసుల మీద,అధికారుల మీద నోరు పారేసుకోవడం సమంజసం కాదు.సప్త సముద్రాల అవల వున్నా పట్టుకొచ్చి నదీ రోడ్డుపై బట్టలూడదీసి నిలబెడతాం అని వ్యాఖ్యానించడం ఆక్షేపనీయం.ఇది నోటి దూల,నోటి దురుసు తప్ప మరేమీ కాదు.మొరిగే కుక్కలు కరవవు,కరిచే కుక్కలు మొరగవు అన్న సామెత గుర్తుకొస్తోంది.అల్పు డెప్పుడు పల్కు ఆడంబరముగాను,సజ్జనుండు పల్కు చల్లగాను,కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా అన్న వేమన పద్యం గుర్తుకొస్తోంది.ఇలాంటి మాటలు ఆటవిక సమాజానికి దారి తీస్తాయి.మళ్ళీ నేనే వస్తా.మీ అంతు చూస్తా అని జగన్ చేసిన వ్యాఖ్యలను తులసి రెడ్డి ఎద్దేవా చేసారు.ప్రస్తుత పరిస్థితుల్లో పులివెందుల నియోజకవర్గం లో జగన్ గెలవడమే కష్టమని తులసి రెడ్డి అన్నారు.ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం లో వైకాపా పోటీ పెట్టలేకపోయిన విషయాన్ని తులసి రెడ్డి గుర్తు చేసారు.ఇప్పటికైనా నోటి దూల తగ్గించుకోవాలని జగన్ కు తులసి రెడ్డి సూచించారు.

## విశ్వా హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి ఉత్సవ వేడుకలు





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 19.**శ్రీకాళహస్తిలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 365వ జయంతి వేడుకులను విశ్వహిందూ పరిషత్ శ్రీకాళహస్తి ప్రఖండ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి నిర్వహించారు. పట్టణంలోని రామ సేతు వంతెన దగ్గర శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులు అర్పించి జయ జయ నినాదాలు చేసారు. అనంతరం రామసేతు వంతెన వద్ద ఉన్న కుడలి ప్రదేశాన్ని శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జంక్షన్ గా ప్రకటించారు. పట్టణంలోని ఉన్న నాలుగు మాడ వీధులలో శోభ యాత్ర నిర్వచించి భేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన సభ ప్రాంగణం వద్ద విశ్వ హిందూ పరిషత్,బజరంగ్ దళ్ ,బీజేపీ,సామాజిక సమరసత వేదిక మొదలగు నాయకులూ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసారు. సభలో విశ్వ హిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి డాక్టర్. భరణి కృష్ణ పాల్గొని ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క గొప్పతనాన్ని గురుంచి ప్రసగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోలా ఆనంద్, విశ్వహిందూ పరిషత్ శ్రీకాళహస్తి ప్రఖండ సంయోజక్ శశాంక్, శాండిల్య,కొండేటి చక్రపాణి,సుబ్రహ్మణ్యం,సతీష్,బాలసుబ్రమణ్యం గారు, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని జీవితం ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం.





- **డాక్టర్ ఎన్.తులసి రెడ్డి,**
- **రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి.**

**వేంపల్లి. వివిన్ పల్లి పెన్ పవర్ ,ఫిబ్రవరి 19.**

శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు.బుధవారం వీరపు నాయిని పల్లి మండలం, అయ్యవారి పల్లి యస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన రామాలయం లో సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాల, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం లో తులసి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ శ్రీ మహా విష్ణువు దశావతారాలలో 7వ అవతారం రామావతారం అన్నారు.ఉత్తముడైన మానవుడు ఎలా వుండాలో శ్రీరాముడు మానవ సమాజానికి చూపించాడని,అదేవిధంగా సీతా దేవి,లక్ష్మణుడు,ఆంజనేయుడు మానవ సమాజానికి మార్గదర్శకం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీయుతులు సదాశివా రెడ్డి,సామ్రాట్,రామయ్య, ఉత్తన్న,నాగ రాజు,రమణ,వినయ్ ,పెద్ద సంఖ్యలో రామ భక్తులు పాల్గొన్నారు.

## కొత్త ఫర్నిచర్ సరఫరా, ఇన్స్టాలేషన్ కొరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానం

- జి. శ్రీదేవి, ప్రిన్సిపాల్ డిస్టిక్ జడ్జి

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్,కడప-ఫిబ్రవరి,19:-**

కడప స్పెషల్ పొక్సో (పి ఓ సి ఎస్ ఓ) కోర్టు నందు ఉపయోగించడానికి కొత్త ఫర్నిచర్ వస్తువుల సరఫరా, ఇన్స్టాలేషన్ కొరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనదని ప్రిన్సిపాల్ డిస్టిక్ జడ్జి జి. శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా అన్ని టాక్స్ లతో కలుపుకొని 1) 7 ఐరన్ అల్మారాలు, 2)1ఐరన్ ర్యాక్, 3)8 ఆఫీసు టేబుల్స్, 4) 3 కుషన్ ఛైర్స్, 5) 30 "%బా%" టైప్ మార్క్ ఛైర్స్, 6) 1 క్రోన్ చైర్, 7) 5 ఐరన్ స్టూల్స్, 8) 2 కోట్ హాంగర్స్, 9) 3 ఉడెన్ బెంచులు, 10) 1 సోఫా సెట్, 11) 5 టీ పాయి, 12)1 డైనింగ్ టేబుల్, 13) 1 ప్లాస్టిక్ చైర్ మొత్తం 13 రకాల ఫర్నిచర్ వస్తువుల సరఫరా, ఇన్స్టాలేషన్ కొరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనదన్నారు.

టెండరుదారు సమర్పించే కొటేషన్ కవరు పైన.అని పొందుపరుస్తూ... సంబంధిత షీల్డు కొటేషన్లను 21-02-2025 తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు.. ప్రిన్సిపల్ డీస్ట్రిక్ట్ కోర్టు, కడప నందు సమర్పించాలన్నారు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత అందిన షీల్డు కొటేషన్లను అనుమతించబోమని తెలిపారు. జిల్లా కోర్టు వారి షరతులు, నిబంధనల మేరకే ఈ టెండరు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందన్నారు.

టెండరు ప్రకటన, ప్రక్రియ, నిబంధనలు, షరతులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం.. వెబ్ సైట్ : నందు చూడవచ్చని.. లేదా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్, కడప నందు నేరుగా గానీ, ఫోన్ నంబర్: 08562-254963 ద్వారా గానీ, ఇమెయిల్ ఐడి: %ఎఆఎబఎఏఅఆఎ.అఅ% ద్వారా గానీ సంప్రదించవచ్చని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు జిల్లాకు రానున్న ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ కుమార్

20న పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న చైర్మన్

**కడప, పెన్ పవర్ ఫిబ్రవరి 19 :** రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా.. ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ కుమార్ బుధవారం రాత్రి కడపకు రానున్నట్లు జిల్లా ఎస్సి కార్పోరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

బుధవారం అనంతపురం జిల్లాలో పర్యటనా కార్యక్రమాన్ని ముగించుకుని రాత్రికి కడప ఆర్%డ%బి గెస్ట్ హౌస్ చేరుకుంటారు. గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఎస్సి నాయకులతో ముఖాముఖి నిర్వహిస్తారు. ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ లోని ఎస్సి కార్పోరేషన్ కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహిస్తారు. అదే సమయంలో జిల్లా కలెక్టర్ తో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 3.30 నుండి 4 గంటల వరకు ప్రెస్ మీట్ నిర్వహిస్తారని.. ఎస్సి కార్పోరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఆ ప్రకటనలో తెలిపారు.ద

## శ్రీ నారా లోకేష్ గారికి స్వాగతం పలికిన అంజూరు చక్రధర్



శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 19 పెన్ పవర్ ప్రతినిధి: తిరుపతి పర్యటన నిమిత్తం ఈరోజు విచ్చేసిన విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారిని, రేణిగుంట విమానాశ్రయం నందు జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ గారు మర్యాదపూర్వకంగా కలిసి, జనసేనపార్టీ తరఫున స్వాగతం పలకడం జరిగింది...

# ప్రకృతి వ్యవసాయంపై జిల్లా రైతుల్లో అవగాహన పెంచాలి.






- **జిల్లా వ్యవసాయ శాఖ అధికారి**
- **డిస్ట్రిక్ట్ లెవెల్ ఓరియెంటెషన్ కాన్వర్జన్స్ మీటింగ్ %ఖాూ% - 2025 సమావేశం**

**పెన్ పవర్ కడప, ఫిబ్రవరి 19 :** ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంపొందించి, ఔత్సాహిక రైతులను అవసరమైన వనరులను సమకూర్చుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర రావు సంబందిత అధికారులులు, సిబ్బందికి సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో.. రాష్ట్ర వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ సంయుక్తంగా అమలు చేస్తున్న "ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం" (ఏపీ సీఎన్ఎఫ్) కార్యక్రమం జిల్లాలో అమలు తీరు, విస్తరణపై.. జిల్లా వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహాయకులతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మహేశ్వర రావు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎపి సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి. ప్రవీణ్ కుమార్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఏపీఎమ్ఐపి పీడి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా సెరి కల్చర్ అధికారి శ్రీనివాసులు రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ.. ప్రకృతి, సంప్రదాయ వ్యవసాయ సాగు, అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో వైఎస్ఆర్ జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం మేరకు.. ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల పరిధిలోని విలేజ్ అగ్రికల్చర్ సహాయకులు, వ్యవసాయ ధికారులు, వికాలేజ్ హార్టికల్చర్ సహాయకులు, హార్టికల్చర్ అధికారులు పూర్తి బాధ్యతలు నిర్వహించాలన్నారు.

సంప్రదాయ వ్యవసాయ సాగు పద్ధతులను అమలు చేసేందుకు.. ఆయా గ్రామాలను యూనిట్లుగా తీసుకుని.. వివోలు, స్వయం సహాయక సంఘాల సభ్యులను ఈ ప్రక్రియలో బాగా స్వామ్యం చేయాలన్నారు. టార్గెట్లు నిర్ణయించుకుని అన్ని యూనిట్ల మంజూరు పూర్తి చేసి.. జిల్లా లక్ష్యాన్ని ఛేదించాలన్నారు. ఇందుకోసం ఆయా విభాగాల అధికారులు అవసరమైన ఆబ్జెక్ట్స్ ను తయారు చేసి సమర్పించాలన్నారు.

జిల్లాలో స్థలం అనుకూలత ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో లేదా పాఠశాలల్లో... న్యూట్రీగార్డెన్స్ ఏర్పాటుకు మ్యాపింగ్ చేయాలన్నారు. సంబందిత అంగన్వాడీ ఆయాలలో సంబందిత అంగన్వాడీ సిబ్బందితో.. అలాగే పాఠశాలల్లో పాఠశాల పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి.. నిర్వహణ, సహకార బాధ్యతలు అప్పజెప్పాలన్నారు. అంతేకాకుండా.. వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్సి కార్పొరేషన్ సంస్థ మొదలైన అన్ని అనుబంధ శాఖలు వారి పరిధిలో నిర్వహించాల్సిన బాధ్యతలను సకాలంలో నిర్వహిస్తూ.. జిల్లాకు కేటాయించిన లక్ష్యం సాధనకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, వివోలు, ఎన్పీఎం (నాన్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్) షాప్ నిర్వాహకులను కూడా.. న్యూట్రీ గార్డెన్ లకు నిర్వహణ, సహకారం అందించేలా ప్రొసీడింగ్స్ తయారు చేయలన్నారు.

బయోడైవర్సిటీ విధానం ద్వారా అన్ని రకాల పంటలను పండించేలా రైతులను, యువతను ప్రోత్సహించాలన్నారు. ఇందులో క్యాటిల్ షెడ్లు, టెర్రస్ గార్డెన్స్, కిన్నెర గార్డెన్స్, గోకులం న్యూట్రిషన్ కమ్యూనిటీ నర్సరీలు, గ్రీన్ మెన్యూర్ యూనిట్లను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి చేసే దిశగా.. ఆయా ప్రాంతాల్లో వనరుల ఆధారంగా ప్రకృతి వ్యవసాయం, అనుబంధ పంటల సాగుకు రైతులు మొగ్గు చూపేలా వారిలో అవగాహన పెంపొందించాలన్నారు.

సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులను ఇప్పుడిప్పుడే పట్టణ ప్రాంత ప్రజల నుండి ఆదరణ మరింత పెరుగుతోందన్నారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సి అవసరం ఇంధన ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో అన్ని శాఖలు పూర్తి స్థాయిలో సహకరించి, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యకర దిగుబడులను ఉత్పత్తి చేసేందుకు సహకరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా.. 5 అంతస్తుల పంటల విధానం, ఎస్సి, ఎస్టీ భూముల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టేలా చూడడం, సుస్థిర మెట్ట సేద్య పద్ధతి, స్వయం సహాయక సంఘ సభ్యులకు న్యూట్రీ గార్డెన్స్, అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రీ గార్డెన్స్, దేశీ ఆవుల కొనుగోలు, ఎన్.పి.ఎం. షాప్ ల నిర్వహణ, విత్తన బ్యాంకులు ఏర్పాటు, సీడ్ టు సీడ్ కిట్స్, నవధాన్య కిట్స్ తయారీ వంటి విషయాలపై సంబంధిత అధికారులకు.. దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయం, అనుబంధ శాఖల అధికారులు, ఉత్పత్తి దారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీ విడుదల



**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 19 పెన్ పవర్ ప్రతినిధి:**ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెగా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2 లక్షల 35 వేల పోస్టులు వెంటనే భర్తీ చేయాలి తిరుపతి జిల్లా కలెక్టర్ గారికి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి తిరుపతి జిల్లా కార్యదర్శి ఎం రామకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి తొండు మల్లికార్జున్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు తిరుపతి పట్టణ కార్యదర్శి పూర్ణ పాల్గొనడం జరిగింది

## కడప అన్నమయ్య జిల్లాలలో అంగన్వాడీ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్. శ్రీరామచంద్రా మిషన్ .










**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 19.** కడప అన్నమయ్య జిల్లాల అంగన్వాడి టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నందు రెండవ రోజు ధ్యానం చేసే పద్ధతులతో పాటు నిర్మలీకరణ విధానము రెండవ రోజు

జిల్లా పరిషత్ బాలికల కళాశాల 103 మంది అంగన్వాడి టీచర్లకు సి మంజుల డి మాధవి లత ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. అలాగే జిల్లా పరిషత్ హై స్కూల్ జయనగర్ కాలనీలో రాచ మోహన్, గురువి రెడ్డి, ధ్యానం వల్ల కలిగే ఉపయోగాలను గురించి, రాచమోహన్ మాట్లాడుతూ జ్ఞానోదయం యొక్క నిజమైన స్థితి మనకు జీవం యొక్క స్థితి గురించి పూర్తి స్పృహ కలిగినప్పుడు దాని ప్రభావం గ్రహించి దానిలో విలీనతను సాధించినప్పుడే పొందగలము అని ఆయన తెలియజేశాడు. అలాగే వీరబల్లి అంగన్వాడీ టీచర్లకు సత్యకుమారి మరియు సత్యకుమారి 60 మంది అంగన్వాడీ టీచర్లకు హార్ట్ఫుల్నెస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇవ్వడం జరిగినది.ల

## మత్స్య సంపదకు చెరువులోకి చేప పిల్లలు



**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19:**గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సూచనలతో రాష్ట్రప్రభుత్వం, మత్స్యశాఖ ఆదేశాలతో పి ఎంఎంఎస్ వై పథకం కింద బుధవారం పట్టణం లోని రావి చెరువులో చేప పిల్లలను వదిలారు. మత్స్య సంపదకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఫిషరీస్ ఆఫీసర్ మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రావి చెరువు నీటి సంఘం ఉపాధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ , టీడీపీ మండల అధ్యక్షులు కొండూరు వేంకటేశ్వరరాజు,రావి చెరువు నీటి సంఘం సభ్యులు దయాకర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# హార్ట్ ఫుల్ నెస్ అంగన్వాడి టీచర్ ట్రైనింగ్ సెంటర్స్ కడప అన్నమయ్య జిల్లాలు.











**హార్ట్ ఫుల్ నెస్ సాధనా పద్ధతులు.**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్. ఫిబ్రవరి 19.**
హాట్ ఫుల్ ధ్యానం ద్వారా హృదయాన్ని కేంద్రంగా చేసుకొని జీవించే ఒక జీవన విధానము . అటువంటి జీవితంలో ప్రతిక్షణం హృదయంతో జీవించడం సాధ్యపడుతుంది . అది ఆధ్యాత్మిక సాధన ద్వారా వివేకవంతమైన మెరుగుపడిన హృదయం యొక్క లక్షణాలకు అనుగుణంగా సహజంగా జీవించడము . ఆ లక్షణాలలో సంతృప్తి ,ప్రశాంతత కరుణ, దైవము ,స్వస్థత ,వంటివి ఉంటాయి.

జ్ఞానోదయం యొక్క నిజమైన స్థితి, మనకు జీవం యొక్క స్థితి గురించి పూర్తి స్పృహ కలిగినప్పుడు , దాని ప్రభావం గ్రహించి దానిలో విలీనతను సాధించినప్పుడే పొందగలము.

అంగన్వాడీ టీచర్లకు రెండవ రోజు యానం చేసే పద్ధతులు మరియు నిర్మలీకరణము గురించి ప్రతిరోజు ఎలా చేయాలి, సాయంత్రం పూట చేయాలి, ముద్రలను తొలగించుకునే పద్ధతులు, రెండవ రోజు తెలియజేశారు.


వల్లూరులో 45 మంది అంగన్వాడీ టీచర్లు హెచ్ ఎఫ్ ఎన్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు .పి గోపాల కృష్ణమూర్తి పి ఉమామహేశ్వరి సత్సంగంలో పాల్గొన్నారు. ప్రొద్దుటూరులో 42 మంది అంగన్వాడీ టీచర్లు , రాజా మరియు
శోభనా పాల్గొన్నారు, అలాగే వేంపల్లిలో 38 అంగన్వాడీ టీచర్లు బివి కృష్ణయ్య మరియు డి శ్రీరాములు, చెన్నూరులో సత్యవతి మరియు వైఎస్ సుబ్రహ్మణ్యం 40 మంది అంగన్వాడీ టీచర్లకు అలాగే గర్ల్స్ హై స్కూల్ చెన్నూరు 54 మందికి సత్యవతి మరియు సుబ్రహ్మణ్యం గారు
ధ్యాన శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు.
కమలాపురం జడ్పీహెచ్ గర్ల్స్ 60 మంది
పి గోపాల కృష్ణమూర్తి పి ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.
మైదుకూరు బ్రదర్ సురేంద్ర మరియు సుబ్బరాయుడు 50 మంది అభ్యసిలకు హెచ్ ఎఫ్ ఎన్ శిక్షణ కార్యక్రమం, సిద్ధవటంలో త్యాగరాజు మరియు తేజేశ్వరరావు 50 మంది అభ్యసిలకు హెచ్ ఎఫ్ ఎన్ ట్రైనింగ్ ప్రోగ్రాము ఇవ్వడం జరిగినది.

రాయచోటిలో మనోజ్ కుమార్ 46 మంది అంగన్వాడీ టీచర్లకు హార్ట్ఫుల్నెస్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఒంటిమిట్టలో బివిఎన్ గోపాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 45 మంది అంగన్వాడీ టీచర్లకు



ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో సివి భాస్కర్ రెడ్డి కృష్ణారెడ్డి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.
ఖాజీపేట మోడల్ జూనియర్ కళాశాలలో
డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ ధ్యానం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి.
ధ్యాన పద్ధతులను ఉపయోగించు కున్నచో మెరుగైన జీవన విధానాన్ని అలవరచుకుంటారని, ధ్యాన పద్ధతులను మరియు నిర్మలీకరణ విధానాన్ని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అంజద్ అలీ తదితరులు పాల్గొన్నారు.
పీకే దీన్నే మండలంలో 50 అంగన్వాడీ టీచర్లకు
ధ్యాన పద్ధతుల తోపాటు నిర్మలీకరణ విధానాన్ని ప్రిసిప్టర్ పి ఉమామహేశ్వరి,
డాక్టర్ ఏ గౌరీ ధ్యాన శిక్షణ శిబిరంలో పాల్గొని
అంగన్వాడీ టీచర్లకు సత్ సంఘ కార్యక్రమాన్ని నిర్వహించారు.







# అంగన్వాడీలకు అభ్యసనపై రెండవ రోజు శిక్షణ కార్యక్రమం

**కలసపాడు ఫిబ్రవరి 19 పెన్ పవర్:** కలసపాడు మండలంలోని స్థానిక బాలికోనత పాఠశాలలో జ్ఞాన జ్యోతి 120 రోజుల అంగన్వాడి అభ్యసన కార్యక్రమం పై రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని సిడిపిఓ ఎన్ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటపాటలతో అంగన్వాడి విద్యను అందించడమే కాకుండా, చుట్టు పరిసర ప్రాంతంలో ఉన్న వివిధ రకాల ఆకృతులను గమనించి పిల్లలకు అర్థమయ్యే రీతిలో, వివిధ విన్యాసాల రూపంలో వారికి అభ్యసనం చేయిస్తారని ఆమె తెలిపారు. అనంతరం డి ఆర్ పి. భూతపాటి, ప్రభాకర్ తనదైన శైలిలో పిపి1 ,పిపి2 ,మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో ఈనాటి రెండవ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ రెండు రోజుల అభ్యసన కార్యక్రమాన్ని ఎంతవరకు నేర్చుకున్నారు అనే విషయంపై కార్యకర్త ముల్లపాటి వర కుమారి చార్ట్ పై రాసి తెలియపరిచారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కోలాటం వేసి అందరిని ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రేమ్ సాగర్, డిఆర్పిలు కృష్ణారెడ్డి, శివారెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఫోటో ఐటమ్. రెండు రోజుల అభ్యసన కార్యక్రమాన్ని వివరిస్తున్న అంగన్వాడీ కార్యకర్త వర కుమారి.



## 23, 24న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలు



**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ 19:**ఈనెల 23, 24న రెండు రోజుల పాటు తిరుపతిలోని సిపిఐ ఆఫీస్ లో జరగనున్న
ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాసభల ప్రచార కరపత్రాలను గూడూరు లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ ఈ మహాసభలలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై రాబోయే కాలంలో చేపట్టవలసిన ఆందోళన కార్యక్రమాల రూపకల్పన జరుగుతుందని,అలాగే నూతన సమితి ఏర్పాటు కూడా జరుగుతుందని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని 40 వేలకు పైగా రాష్ట్రంలో పెండింగ్ క్లైములు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని, ఈ మహాసభలలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని పెండింగ్ క్లైములు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికులకు పిల్లల చదువులకు పెళ్లిళ్లకు ప్రసవాలకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని అలాగే ప్రమాదాలలో చాలామంది కార్మికులు అంగవైకల్యం చెందారని కొంతమంది చనిపోయారని వారికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం నుండి అందించవలసిన నిధులు వెంటనే తక్షణమే వారికి అంది ఇవ్వాలని మహాసభలలో తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ ప్రభాకర్,
సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశి కుమార్, నగర కార్యదర్శి కాలేషా, ఏఐటీయూసీ నాయకులు వెంకటయ్య,విఆర్ నాయుడు, మేస్త్రి చౌడయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కడప..... ఆర్పి చేతివాటం.

దొరికిన కాడికి దోచుకో...

**పెన్ పవర్ కడప ఫిబ్రవరి 19.** డ్వాక్రా గ్రూపు ఆర్ పి చేతివాటం.
బినామీ పేర్లతో 14లక్షలు కుచ్చుటోపి న్యాయం కోసం కడప ఎమ్మెల్యే ని కలిసిన బాధిత డ్వాక్రా మహిళలు. డ్వాక్రా సభ్యులకు తగిన న్యాయం చేయాలని మెప్మా పిడి, సి ఎం ఎం.,కు ఎమ్మెల్యే ఆదేశం. మా పొదుపు డబ్బులను మాకు ఇవ్వాలంటూ సభ్యులు డిమాండ్. అధికారుల ముందే డ్వాక్రా సభ్యులను దుర్భాషలాడుతూ దాడికి దిగిన ఆర్ పి. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆర్ పి,పై ఫిర్యాదు చేసిన డ్వాక్రా మహిళలు.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలి

**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 19.**
మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష
రైతులకు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న మన
ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలి...లి
లిరైతులకు మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్న ఈ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడప నుంచి అమరావతికి తరలించవద్దు అని
లిప్రభుత్వాన్ని కోరిన మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ భాష....



## ఏపీ, సీఎం సారు.

రైల్వే కోడూరు నియోజకవర్గమును అభివృద్ధి చేయండి....

ముక్కా రూపానందరెడ్డి.



**అన్నమయ్య జిల్లా పెన్ పవర్ ఫిబ్రవరి 19.** అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు:
కడపజిల్లా (కుడ) చేర్మెన్ మరియు టీడీపీ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం ఇంచార్జి ముక్కా రూపానందరెడ్డి, నేడు బుధవారం ఆంధ్రప్రదేశ్ విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను పరిష్కరించాల్సిందిగా వినతి పత్రం అందించినన్నారు.
అలాగే నరసరంపేట రక్షణ గోడ, వెంకటగిరి రోడ్డు తదితర ముఖ్య అంశాలన్నీ వినతి పత్రం రూపంలో అందించి ఒక్కొకటిగా వివరించారు.
సీఎం చంద్రబాబు వీటన్నిటిపై సానుకూలంగా స్పందించరని, ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినరన్నారు.
రైల్వేకోడూరు నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉన్న ముక్కా కుటుంబాన్ని అభినందించిరన్నారు.

# మంత్రి నారా లోకేష్ .. కార్యకర్తలతో సమావేశం...

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 19.**
ఇకపై నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం: నారా లోకేశ్ నిర్ణయంలి
తిరుపతి పర్యటనలో కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం
ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేత
కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలని నేతలకు పిలుపు
తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేత అని స్పష్టం చేసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్... తాను అన్న మాటలను ఆచరణలో పెట్టారు. కార్యకర్తే అధినేత అన్న మాటను శిరసావహిస్తూ... తన తిరుపతి నియోజకవర్గ పర్యటనలో ముందుగా పార్టీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇకపై ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా మొదట కార్యకర్తలతో భేటీ కావాలని మంత్రి నారా లోకేశ్ నిర్ణయించుకున్నారు. బాబు ష్యూరిటీ– భవిష్యత్ కు గ్యారెంటీ, పార్టీ సభ్యత్వం, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్ లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలు, నాయకులతో ఎక్కువ సమయం కేటాయించనున్నారు.
అందులో భాగంగానే నేడు తిరుపతిలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేశ్... ముందుగా టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు ష్యూరిటీ–భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.

**పనిచేసే వారిని ప్రోత్సహిస్తా**

పార్టీని బలోపేతం చేసేందుకు నేను సగం రోజు మీతో గడుపుతున్నాను. పార్టీ, ప్రభుత్వం రెండూ అనుసంధానమై ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. పార్టీలో నూతనంగా క్లస్టర్, యూనిట్, బూత్ విధానాన్ని తీసుకురావడం జరిగింది. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు.. అన్నా నేను కష్టపడ్డాను.. నన్ను గుర్తించడం లేదని చాలా మంది నాతో చెప్పారు. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తా. పార్టీ లేకపోతే మనం ఎవరూ లేము అని గుర్తుంచుకోవాలి. ఇవాళ మనకు సమాజంలో గౌరవం లభిస్తోందంటే అందుకు కారణ తెలుగు దేశం పార్టీనే.
కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి
ఎన్నికల్లో గెలిచాం, తిరుగులేదనే ధోరణి సరికాదు. నిత్యం ప్రజల్లో ఉండాలి. మంగళగిరిలో నేను 91వేల మెజార్టీతో గెలిచా. నాకు ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నా. బాధ్యత పెరిగింది. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి. అలకలు మానుకుని నాయకులు సమిష్టిగా పనిచేయాలి. గత ఐదేళ్లలో మనం అనేక కష్టాలు ఎదుర్కొన్నాం. అక్రమ కేసులు పెట్టారు, లాఠీఛార్జి చేశారు. అవన్నీ మర్చిపోకూడదు.
వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి
పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చినా కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. వైసీపీ నేతలు రెడ్ బుక్ గురించి మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు ప్రజలను, మనల్ని ఇబ్బంది పెట్టారు. తప్పుచేసిన వారిని పద్ధతి ప్రకారం చట్టపరిధిలో శిక్షిస్తాం.
వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి
కార్పొరేటర్ల తో సమావేశమైన నారా లోకేశ్



కార్యకర్తలతో సమావేశం అనంతరం మంత్రి నారా లోకేశ్ తిరుపతి నగర కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

## విద్యార్థులు చదువు,, క్రీడల్లో ముందుండాలి..... గీతాంజలి రమణ.







**అన్నమయ్య పెన్ పవర్ ఫిబ్రవరి 19.**అన్నమయ్య జిల్లా, రాజంపేట గీతాంజలి జూనియర్ కాలేజి లో నేడు బుధవారం
ఘనంగా ఫారెవెల్ డే 18 వ వార్షికోత్సవం ను
విజయ వంతంగా జరుపుకున్నారు.
ఈ కార్యక్రమనికి ముఖ్య అధితులు గీతాంజలి విద్యాసంస్థల చేర్మెన్ యస్. వెంకటరమణ
మరియు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు పి.లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.
గీతాంజలి విద్యాసంస్థల చేర్మెన్ రమణ మాట్లాడుతు.... నేటి పిల్లలే రేపటి పౌరులు, విద్యార్థులు చదువులోనే కాదు క్రీడాల్లో కూడా ముందుండాలి.
విద్యార్థులు బాగా చదివి, ఉద్యోగం చేసి సంఘానికి తల్లి తండ్రి, గురువు కి మంచిపేరు తేవాలి.
విద్యార్థులు సెల్ ద్వారా ట్విట్టర్, ఫెస్బుక్, టెలిగ్రామ్ మైకంలో పడి చదువు ని నిర్లక్ష్యం చేయద్దన్నారు.
అలాగే ముస్లిం మైనారిటి తెలుగుదేశం అధ్యక్షులు యస్. సామి భాష మరియు నాగేశ్వర్, మరియు జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ బి.రామకృష్ణంరాజు , పి. రామాంజనేయులు, తెలుగు అధ్యాపకులు పి. రామ మోహన్, కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు మంచి సందేశం ఇచ్చి ఉపన్యసించారు.
ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యార్థులకు కాలేజీ టాపర్స్ 2023–24 బ్యాచ్ కాలేజ్ ఫస్ట్ వచ్చిన వాళ్ళకు , స్టాఫ్ కు మరియు ముఖ్య అతిధులుకు బహుమతులు అందజేశారు.
అలాగే విద్యారులకు మరియు స్టాఫ్ కు ముఖ్య అతిధులు శుభాభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వై. సూర్యనారాయణ , యం. సునీత, వి.రమేష్ , పి.విమల, ఏ. నాగమున్నిద్ర, యం. శ్రీధర్, రెడియ్య, మరియు డిగ్రీ ప్రిన్సిపల్ పి. సుబ్బరాయుడు, కే . గంగరాజు, యం. శ్రీనివాసుల రెడ్డి, కే శ్రీ హరి, డిగ్రీ కాలేజీ టీచింగ్ నాన్ టీచింగ్ వారు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసారు .







## జగన్ వ్యాఖ్యలపై పోలీస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం.

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమకోఆర్డినేటర్ ఫిబ్రవరి 19.**జగన్ వ్యాఖ్యలపై పోలీస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం..
మా మనోభావాలు, ఆత్మస్థైర్యం దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు.లి
ఏపీలో శాంతిభద్రతలు దిగజారిపోయాయనడం సరికాదు ఏపీ పోలీసులను కించపరిచేలా మాట్లాడటం దుర్మార్గం.
అధికారులు రిటైర్ అయిన తర్వాత కూడా వారిని తీసుకొచ్చి బట్టలూడదీసి నిలబెడతాననడం సమంజసమా?
ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న పోలీసులు గత 8 నెలల క్రితం వైసీపీ ప్రభుత్వంలో పనిచేసినవారే..ఆ విషయం జగన్ మరిచిపోయినట్లున్నారు.
జగన్ వ్యాఖ్యలు అత్యంత బాధాకరం.. జగన్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి..జగన్ తన రాజకీయ లబ్ధి కోసం పోలీసులను కించపరుస్తూ మాట్లాడటం దురదృష్టకరం.
మేము నాలుగు సింహాలకే సెల్యూట్ చేస్తాం తప్ప.. చట్టాలను గౌరవించని వారికి చేయం. బెదిరింపు వ్యాఖ్యలు చూస్తుంటే ప్రజాస్వామ్యం, చట్టాలపై జగన్‌కు గౌరవం లేదని తెలుస్తోంది.
ఇప్పటికైనా బెదిరింపు వ్యాఖ్యలు మానుకోవాలి : పోలీస్ అధికారుల సంఘం.

# సుందరముగా మారుతున్న శ్రీకాళహస్తి

**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 19 పెన్ పవర్** పెడితేనేది శ్రీకాళహస్తి సుందరంగా రూపు దిద్దుకుంటూ పలువురిని ఆక్రస్తిస్తుంది బైపాస్ ఆర్చి వద్ద నుంచి శ్రీరామ్ నగర్ కాలనీ వరకు డివైడర్లలో ఏర్పాటు చేసిన నంది స్తంభాలు పూల చెట్లు ఆకర్షిస్తున్నాయి దీనిపై స్థానిక ప్రజలు మాట్లాడుతూ తిరుమల తరహాలో డివైడర్లలో నందీశ్వరుడు విగ్రహాలను ఏర్పాటు చేయడం బాగుందన్నారు ఎమ్మెల్యే సుధీర్ వెంకటరెడ్డి కృషిని ఈ సందర్భంగా కొనియడారు కలర్ లైట్లు పెట్టాలని కోరారు

